# మూఢ నమ్మకాలకు స్వస్తి...

## కొత్తజీవితాలపై ఆసక్తి

### 'పోతరాజులు' మారుతున్నారు

(న్యూస్‌టుడే, నిజామాబాద్)

విభిన్న వస్త్ర ధారణం... పల్లెల్లో వారిని చూస్తేనే యుక్త వయస్సు వెళ్ళికాని అమ్మాయిలకు హడల్... గ్రామంలో అనుకోని విపత్తులు ఎదురయితే, గ్రామదేవతలను ప్రసన్నం చేసుకోడానికి 'ఊర పండుగల' నిర్వహణ. వాటికి వీరే ప్రధాన పూజారులు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినా, మూఢనమ్మకాలను బలికించేందుకు ఉపయోగపడడం.. ఊరిమీద తలా కొంత ఇచ్చే ధాన్యంపైనే ఆధారపడిన బతుకులు... సాంఘిక దురాచారమైన' వ్యవస్థ వేళ్ళూనుకుని బతికి బట్టకట్టడానికి కారకులుగా ముద్ర.. ఇవన్నీ జిల్లా వ్యాప్తంగా ఉన్న 'పోతరాజు'లపై వ్యక్తమయ్యేఅభిప్రాయాలు.. ఒక విధంగా వీరిది దుర్భరమైన జీవితం.. వీరిలో అత్యధికులు ఆర్థికంగా ఏమీలేని కుటుంబాలకు చెందిన వారే. జోగిని వ్యవస్థకు మూలకారకులుగా పేరుపడిన పోతరాజుల్లో పరివర్తనకు తెచ్చేందుకు కలెక్టర్ అశోక్‌కుమార్ చేసిన ప్రయత్నాలు వృథా పోలేదు.. వందలాది మంది పోతరాజులు తమ పాతజీవితాలకు స్వస్తిచెబుతామని స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు..

జోగిని దురాచారం వేళ్ళూనుకున్న జిల్లాలో గత సంవత్సరం కలెక్టర్ అశోక్‌కుమార్ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం సాంఘిక దురాచారాలమూలంగా గ్రామీణ ప్రాంతాల్లో అష్టకష్టాలు పడుతున్న వారి జీవితాల్లో కొత్త వెలుగు ప్రసరించేందుకు కారణమైంది. 'జోగిని'ల తయారీలో కీలక భూమిక పోషించే పూజారి పాత్రధారులైన 'పోతరాజు'ల్లో పరివర్తన తీసుకు వచ్చేందుకు జిల్లా కేంద్రంలోని రెండు వందల మంది పైగా ఉన్న పోతరాజులు పాతజీవితాల్ని వదిలిపెట్టేందుకు ముందుకు వచ్చారు. పుట్టుజుట్లు కత్తిరించుకున్నారు.

జిల్లా కేంద్రానికి వీరు చేరుకోవడానికి జిల్లా యంత్రాంగం దయాపైస ఖర్చుపెట్టలేదు. ఎవరికి వారు స్వచ్ఛందంగా ముందుకు రావడంతో వీరికి పునరావాసం కల్పించేందుకు ప్రయత్నానికి ప్రతిపాదనలు పంపించారు. ప్రతిపాదనలు ఆమోదం పొందడంతో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సాయం అందించారు. ఎక్కువ మంది ఎడ్లబళ్ళ రూ. పదివేల చొప్పున పెక్కుడు డిపాజిట్లు పొందారు. ఈకొద్ది ఆర్థికపరమైన ఆసరాతో కొత్త జీవితాలు ప్రారంభించారు. పిల్లలను బడికి పంపడం అలవాటు చేసుకున్నారు. ఏడాది కాలంలోనే వీరి జీవన శైలిలో స్పష్టమైన మార్పు కానవచ్చింది. దీంతో స్ఫూర్తి పొంది జిల్లా వ్యాప్తంగా ఉన్న పోతరాజులు తాము పాత బతుకులు వదులుకుంటామని ముందుకు వస్తున్నారు. కామారెడ్డి ప్రాంతానికి చెందిన కలెక్టర్‌ను కలిశారు. పెద్ద ఎత్తున కామారెడ్డిలోనే మొదటివారంలో నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారు. ఖరీఫ్ సీజన్ ఆరంభం కావడం, వర్షాల మూలంగా గ్రామీణ ప్రాంతాల్లో అతిసారం తదితర వ్యాధులు ప్రబలేందుకు అవకాశాలు అనుకూలంగా ఉన్న తరుణంలో 'పోతరాజు'ల అవసరం మూఢనమ్మకాలు పెట్టుకు నేలాడే గ్రామాల్లో ఉంటుంది. ఊరపండుగల నిర్వహణకూ ఇవి అనుకూలమైన రోజులు కావడం, ఇదే సమయంలో పోతరాజులు ముందుకు రావడం విశేషం.

